RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి146 పేజీలు 04మంగళవారం11నవంబర్2025



# ధాన్యం సేకరణలో తెలంగాణ రికార్డు..

మన సాక్షి గొంతుక డెస్క్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే ఖరీఫ్ సీజన్‌లో 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం దేశంలోనే ఇది తొలిసారని అన్నారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యంలో 3.95 ఎల్ఎంటి సన్న రకం, 4.59 ఎల్ఎంటి దొడ్డు రకం ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ కేంద్రాలకు ధాన్యం విక్రయించిన రైతుల సంఖ్య కూడా గతేడాది (55,493) పోలిస్తే ఈసారి 1,21,960కి పెరిగిందన్నారు

# చలి పులి పంజా..

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు,

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 10.2 డిగ్రీల నుంచి 16.1 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో కనిష్ఠ ఉష్ణోగ్రత 10.2 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా గడిగూడలో 10.4 డిగ్రీలు, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణీలో 10.9 డిగ్రీలు నమోదైనట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.నవంబర్‌లో ఒకటి, రెండు రోజులు విపరీతమైన చలి ఉండే అవకాశమున్నదని హెచ్చరించింది. కనిష్ఠ ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్‌కు పడిపోయే సూచనలున్నాయని తెలిపింది.



# త్వరలోనే ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ


మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి ద్వారా చీరల పంపిణికి సిద్ధం అయ్యింది.మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని.. మహిళలకు చీరలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అయ్యింది.మరో వారంలో చీరల ఉత్పత్తి సేకరణ పూర్తి అయ్యి.. ఇప్పుడు పంపిణీకి సిద్ధంగా చీరలు ఉన్నాయని సమాచారం






# కొత్త 'జిన్నా' లు ఉద్భవించకూడదు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో 'వందేమాతరం' పాడటం తప్పనిసరి చేస్తున్నట్లు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. దేశంలోని మరో కొత్త జిన్నా ఉద్భవించకూడదంటే భారత్ పై ప్రేమ పెరగాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు, విద్యా సంస్థలలో వందేమాతరం పాడటం తప్పనిసరిగా చేస్తామని యూపీ ముఖ్యమంత్రి వెల్లడించారు




# 7 గంటల నుంచే పోలింగ్

మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ సీటుకు నవంబర్ 11 మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.గత ఎన్నికల్లో కంటే ఒక గంట ఎక్కువ సమయం కేటాయించారు. 4 లక్షలకు పైగా ఓటర్లు 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఎన్నికల కమిషన్ అధికారులు, పోలీస్ శాఖలు కలిసి మూడు స్థాయిల భద్రత, డ్రోన్లు, వెబ్కాస్టింగ్తో సహా పూర్తి ఏర్పాట్లు చేశారు




# ఢిల్లీలో భారీ పేలుడు..

మన సాక్షి గొంతుక డెస్క్ ఢిల్లీ ఒక్కసారిగా భారీ పేలుడుతో ఉలిక్కిపడింది.సోమవారం సాయంత్రం 6.45 గంటల సమయంలో, చారిత్రక ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో నిలిపి ఉంచిన ఒక కారులో పేలుడు సంభవించింది. బ్లాస్ట్ తీవ్రతకు ఆ చుట్టుపక్కల నిలిపి ఉంచిన ఐదు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి, మంటలు చుట్టుపక్కలకూ వ్యాపించాయి.తాజా అప్‌డేట్‌ల ప్రకారం.. 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

# వీధి కుక్కలపై కట్టడి...

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరాన్ని డాగ్ ఫ్రీ సిటీగా చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాచరణ ఆరంభించింది. జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని ఆసుపత్రుల వద్ద వీధి కుక్కలను పట్టుకొని వాటికి స్టెరిలైజేషన్ శస్త్రచికిత్సలు చేసి షెల్టర్లకు తరలించడం ప్రారంభించారు.అఒకవైపు వీధి కుక్కలను జన సమ్మర్థ ప్రాంతాల నుంచి తరలిస్తోంది.మరో వైపు జీహెచ్ఎంసీలో పెంపుడు కుక్కల యజమానులకు మై జీహెచ్ఎంసీ మొబైల్ యాప్ ద్వారా వారి కుక్కలను నమోదు చేయమని సూచించింది.వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ , టీకాలు వేయడానికి ప్రణాళికలు చేపడుతోంది.



# ఎన్. టి. పి. సి. కి రానున్న జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చెర్మన్ కిషోర్ మక్వనా







మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని.ప్రత్యేక సమావేశానికి ఆయనతో పాటు ముగ్గురు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ సభ్యులు హాజరుకానున్నారు...పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసికి, ఈనెల,15 ,16వ తేదీల్లో, ఢిల్లీ నుండి నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన రానున్నారు. ఆయనతో పాటు ముగ్గురు జాతీయ ఎస్. సి. కమిషన్ సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కానున్నారు.అలాగే 17వ తేదీన పెద్దపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో పాటు ఐదుగురు సభ్యులుసింగరేణి, ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్, రైల్వే, ఇతరాత్ర పరిశ్రమలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ కార్మికులు,దళిత ఉద్యోగ సంఘాలు,ఆలిండియా ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,ఇతర దళిత సంఘాల వారికి ఉద్యోగ పారంగా ఉన్న సమస్యలను తెలియజేయడానికి నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ లను సంప్రదించగలరని కోరారు.ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులకు దళిత నాయకులకు ముఖ్యమైన సమస్యలు మాత్రమే దరఖాస్తు రూపంలో వారి దృష్టికి తీసుకు రాగలరని తెలియజేశారు.ఈ నెల 15, 16న, పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి,రామగుండంవస్తున్న నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ తోపాటు ఇద్దరు సభ్యులు నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు, నేషనల్ డైరెక్టర్ రానున్నారు. ఈ నెల 15, తేదీన ఢిల్లీ నుండి వచ్చే ఇద్దరు సభ్యులు ఎన్ టి పి సి జ్యోతిభవనం లో బస, చేస్తారని తెలియజేశారు. 16వ తేదీన నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన ఎన్టిపిసి జ్యోతిభవన్ లో అందుబాటులో ఉంటారని చెప్పారు.చైర్మన్ను కలువాలనుకునేవారు నేషనల్ ఎస్సీకమిషన్ సభ్యులు,శ్రీ వడ్డేపల్లి రాంచందర్ ను ముందుగానే సంప్రదించగలరని కోరారు.17న, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ రేణిగుంట్ల ప్రవీణ్ మరో ఇద్దరు సభ్యులు పెద్దపల్లి జిల్లా పర్యటన కు వస్తున్నారని వివరించారు, 17వ తేదీన, మంథని బాలుర, గురుకుల పాఠశాల,రామగుండంలో బాలికల గురుకుల పాఠశాలను సందర్శించనున్నారు. వారు ఎన్టిపిసి జ్యోతిభవన్ లో(ఎన్ టి పి సి గెస్ట్ హౌస్) బస చేస్తారు, తెలంగాణ రాష్ట్ర,ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలవాలనుకునేవారు, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ ను కలవాలని తెలిపారు.

# బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 10 హైదరాబాద్ అన్ని నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలకు మరియు ఎంపీలకు మంత్రులకు ఎమ్మెల్సీలకు బీసీల డిమాండ్ లతో కూడిన వినతి పత్రాలను అందించనున్నట్లు అలాగే నవంబర్ 10వ తేదీతో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలకు రెండు సంవత్సరాలు పూర్తి అయినందున ఆయా జిల్లాలలో జ్యోతిరావు పూలే విగ్రహాల ముందు నల్ల కండువాలు వేసుకొని నిరసన కార్యక్రమాలను చేపట్టాలన్న బీసీ హక్కుల సాధన సమితి నిర్ణయాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర శాసనసభలో బిల్లు ఆమోదింపజేసి అఖిలపక్షాల ఏకగ్రీవ తీర్మానాన్ని కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం అట్టి బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా కాలయాపన చేయడానికి నిరసిస్తూ అలాగే రాష్ట్రానికి చెందిన అఖిలపక్ష నాయకులను అఖిలపక్ష బీసీ సంఘాలను ప్రధాని వద్దకు తీసుకెళతామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకోవాలనే డిమాండ్తో ఈ నిరసన కార్యక్రమాలను, సత్యాగ్రహ దీక్షలు, ప్రజాప్రతితులకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలియజేశారు.అలాగే జూబ్లీహిల్స్ ఉపయోగంలో పోటీ చేస్తున్న బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన గెలుపు కొరకు బీసీలందరూ కృషి చేయాలని బిఆర్ఎస్కు బిజెపికి దిమ్మతిరిగే ఫలితాన్ని జూబ్లీహిల్స్ ఓటర్లు ఇస్తారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు ఈ సమావేశం లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షత వహించగా, సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి రాయబడి పాండురంగం చారి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి కృష్ణ పల్నాటి యాదయ్య, ఉపాధ్యక్షుడు లొడంగి శ్రవణ్ కుమార్, పెరుగు కుమార్ చింత కింది కుమారస్వామి బాలయ్య యాదవ్ బాపు రాజు ధీటి నరసయ్య, కొమర్రాజు వెంకట్, రమేష్ బొట్ల శ్రీనివాస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు రెండేళ్లు పూర్తి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 10 హైదరాబాద్ బీసీ అభ్యున్నతికి పాటుపడతామని గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో నేటి ముఖ్యమంత్రి నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చి సరిగ్గా నేటికీ రెండేళ్లు పూర్తయిందని కానీ అమలకు నోచుకో పోవడం బాధాకరవని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, అన్నారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జ్యోతిరావు పూలే చిత్రపటం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నల్ల కండువాలు వేసుకొని బీసీ సంఘాల ప్రతినిధులు నిరసన తెలియజేసిన సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.... బీసీల అభివృద్ధి కొరకు 21 హామీలు ఇచ్చి ఉన్నారని ముఖ్యంగా స్థానిక సంస్థల్లో, విద్యలో, ఉద్యోగంలో, ఉపాధిలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని అట్టి హామీ అమలు కావాలంటే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాల్సి ఉండగా బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని అందువల్ల అఖిలపక్షాలను ప్రధాని వద్దకు తీసుకెళ్లడంలో ముఖ్యమంత్రి చొరవ చేయకపోవడం బాధాకరమని వారు అన్నారు బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య లు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని అందుకు కావలసిన అన్ని రకాల ప్రయత్నాలు బలంగా చేసి కేంద్ర ప్రభుత్వపై ఒత్తిడి పెంచి కేంద్రం మెడలు వంచి బిసి బిల్లు షెడ్యూల్ తొమ్మిదిలో చర్చేందుకు ముఖ్యమంత్రి అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయాలనివారు విజ్ఞప్తి చేశారు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ అమరారపు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పెద్దపంగ సురేష్ బాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యడపల్లి అరుణ్ కుమార్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లల మర్రి పుల్లారావు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్, తక్కెళ్ళ నాగార్జున బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ చంద్రయ్య గౌడ్ మురళి సత్యనారాయణ రాంప్రసాద్ ఎర్రమాద సైదులు నామ రవి చిట్టిప్రోలు శ్రీను షేక్ నబులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా నిలుస్తున్న సుమన్ ట్రస్ట్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 10 హైదరాబాద్ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎన్ హెచ్ ఆర్సి ఆత్మకూరు మండల అధ్యక్షులు కలకోట్ల రాజేష్.ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో తన తమ్ముడు కలకోట్ల సుమన్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. సుమన్ ఆరో వర్ధంతి సందర్భంగా ఆకునూరి సారమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా సుమన్ ట్రస్ట్ ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుల పెద్దలు యూత్ నాయకులు పెద్ద పాల్గొన్నారు.




# ఆర్ ఎం పి వైద్యులకు ప్రభుత్వం అండగా ఉండాలి

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 10 హైదరాబాద్ ఆర్.ఎం.పి వైద్యులను తెలంగాణ ప్రభుత్వము 30 రోజులు శిక్షణ ఇచ్చి గత కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా గుర్తింపు కార్డు ఇవ్వడం జరిగింది తెలంగాణలో మారుమూల గ్రామాలకు ఆర్ఎంపీ సేవలు ప్రజలకు అవసరం కాంగ్రెస్ ప్రభుత్వము వాళ్లను గుర్తించి మళ్లీ 45 రోజులు శిక్షణ ఇప్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ అందే బీరన్న కోరడం జరిగింది చానా చదువుకున్న డాక్టర్లు గ్రామాలకు వెళ్లడం లేదు అందువలన పేదలకు ఆర్.ఎం.పి పి.ఎం.పి లు కొంత పేదలకు మేలు జరగడం జరుగుతుంది అందువలన ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసు చేసుకొని తెలంగాణలో ఉన్న వేలాది మంది ఆర్ఎంపీలకు మళ్లీ డాక్టర్ల దగ్గర శిక్షణ ఇప్పించి వాళ్లకు గుర్తింపు కార్డులు ఇప్పించగలరని అదేవిధంగా జీవన వృత్తి ప్రభుత్వమే కల్పించాలని కోరడం జరిగింది.

# కవి దిగ్గజం అందేశ్రీ కన్నుమూత..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 10 హైదరాబాద్ ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) కన్నుమూత.ప్రముఖ రచయిత అందెశ్రీ (64) కన్నుమూతఉదయం ఇంట్లో కుప్పకూలిన అందెశ్రీ గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జననం జయ జయహే తెలంగాణ గీతం రచించిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ఇటీవల రూ.కోటి పురస్కారం అందించిన ప్రభుత్వం అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అశువు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట2006లో గంగ సినిమాకు అందెశ్రీకి నంది పురస్కారంఅందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు 2014లో అకాడమిఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ 2015లో దాశరథి సాహితీ పురస్కారం అందుకున్న అందెశ్రీ 2015లో రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం2022లో అందెశ్రీకి జానకమ్మ జాతీయ పురస్కారం 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం
లోక్ నాయక్ పురస్కారం అందుకున్న అందెశ్రీ ఉదయం 7:25కి అందెశ్రీ మృతి చెందినట్టు వైద్యుల ప్రకటించారు.



# అన్నదానం మహాదానం

## మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ మధుసూదనాచారి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి):** ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురంలోని శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ముద్ద గోని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన చారి హాజరయ్యారు. ఎమ్మెల్సీ భక్తిశ్రద్ధలతో శివుడికి పూజలు చేశారు. అనంతరం శివ స్వాములకు స్వయంగా ఎమ్మెల్సీ అన్న ప్రసాదం చేశారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు సాయినాథ్ రాజ్, కళ్యాణ్, సుబ్బు, సందీప్, పవన్, అయ్యప్ప స్వాములు, కాలనీవాసులు ఉన్నారు.

## మరకత శివలింగాన్ని దర్శించుకున్న హైడ్రా కమిషనర్

# రంగనాథ్ సతీమణి లావణ్య



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కార్తీక సోమవారం ఉదయం బ్రహ్మ ముహూర్తమున హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ నిర్వాహకులు ఆమెను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యుడు హన్మంతు, అర్చకులు సాయి శివ, ప్రమోద్, వీరేష్ ఉన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి

# తీగల అనిత రెడ్డి

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దమ్మ తండా లో రెస్ట్ సెల్ అధ్యక్షుడు నరసింహ నాయక్, నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా.. మాజీ జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి పాల్గొని రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య తోపాటు పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్ చిన్న తుప్పర గ్రామ మాజీ సర్పంచ్ పోలేపల్లి శ్రీనివాస్, చిన్న తుప్పర గ్రామ శాఖ అధ్యక్షులు ఆదిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి చంద్రయ్య, సతీష్ చందర్ మరియు తదితర నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.



సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన బచ్చలి ప్రవీణ్ కుమార్ మండలంలోని తుర్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తీకి చెందిన ఇల్లందుల రాజమణి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ తన దరఖాస్తులో అడ్డా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. చెన్నూర్ మండలం ఆస్నాద్ గ్రామానికి చెందిన రామిళ్ళ ప్రమీల తనకు 2013లో ప్రభుత్వం భూమిని పట్టా ఇచ్చిందని, ఇట్టి పట్టాను డిజిటలైజ్ చేసి నూతన పట్టా పాస్ పుస్తకం మంజూరు చేసి తనకు భూమిని చూపించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గవ్వల శంకరయ్య మండలంలోని రెబ్బెనపల్లి గ్రామ శివారులో తన తల్లి నుండి వారసత్వంగా వస్తున్న భూమికి పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని అశోక్ రోడ్ ప్రాంతానికి చెందిన బెజ్జంకి రమ తన భర్త కంచరీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించే వారిని, తనకు పక్షవాతం రావడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని, భర్తకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన ఆసరి రాజలక్ష్మి నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కాసర్ల శ్రీనివాస్, మంచు శంకర్ లు తమ దరఖాస్తులో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని, ప్రతి నెల సదరం శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 17న ఛలో ఢిల్లీ.

## కులవివక్షతను ఎదుర్కోవడానికే దళిత ఆత్మగౌరవ పోరాటం.



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోలు గ్రామంలో మాట్లాడుతూ... విశ్వాసాలు, ధర్మాల పేరుతో చట్టాలను రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించకుండా దాడులు చేస్తామంటే సహించేది లేదు.- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. సీజే పై దాడి చేసి దళితుల ఆత్మగౌరవాన్నే కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతను, గౌరవాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని దీనికి వివక్షతనే ప్రధాన కారణమని ఆ వివక్షతను ఎదుర్కోవడానికే నవంబర్ 17న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని ఈ ఢిల్లీకి యువతరం సిద్ధమై ఆత్మగౌరవ పోరాటంలో భాగం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు.మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ... భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్ని ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని అన్నారు. ఈ దేశ చట్టపరమైన వ్యవస్థలకు కూడా దళితులు అంటరానివారయ్యారని మండిపడ్డారు. గవాయి గారు దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారి ఈ నెల 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఛలో ఢిల్లీకి పిలుపునిస్తున్నామని, రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఎక్కడైతే దాడి జరిగిందో అక్కడే దేశానికే ఓ సంకేతనిద్దాం మన ఆస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని, న్యాయాన్ని కాపాడుకోవడం కోసం నవంబర్ 17న ఛలో ఢిల్లీకి దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బక్కని అశోక్ మాదిగ, అనిల్ మాదిగ, జోగు నాగభూషణం మాదిగ, కల్లేపల్లి బాలరాజు మాదిగ, సుమన్ మాదిగ, సిద్ధులు మాదిగ, వరుణ్ మాదిగ, ఎర్ర నవీన్ మాదిగ, సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను ఆపండి పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:)** ప్రజావాణికి 29 ఫిర్యాదులు.. రెవెన్యూ శాఖ -13, ఇతర శాఖలు 16, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు అందాయి.ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు వినిపిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ:-ప్రజావాణి కార్యక్రమంలో అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని,పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 13,ఇతర శాఖలకు 16, మొత్తం 29 దరఖాస్తులు అందాయని తెలిపారు.అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్,సంక్షేమ హాస్టళ్లు,గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలి,పత్తి,వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.తరువాత కలెక్టర్ బాల్యవివాహాలను ఆపండి పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల అధికారులు, మండల తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి సి ఐ టి యు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు 4 నెలలుగా జీతాలు రావడంలేదని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను సిఐటియు మండల కన్వీనర్ కోమాండ్ల గురువయ్య లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 4 నెలల నుండి జీతాలు రాకపోవడంతో కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, బట్టలు,సబ్బులు,, నూనె,బ్లౌజులు, ఇవ్వడం లేదని కార్మికులకు అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటుందని కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు, ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అరకోరా జీతాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, తక్షణమే పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే సిఐటియు ఆధ్వర్యంలో నిర్వాధిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చిత్రం శ్రీను, క్రాంతి, రామలింగయ్య, సాంబయ్య, వెంకటమ్మ, సైదమ్మ ,మేరమ్మ, మల్లమ్మ సైదమ్మ, మైసయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు

## స్వంత ఇంటి పథకం అమలు కోసం విధివిధానాలు రూపొందించి పరిష్కరిస్తారు.



మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని.సింగరేణి మైన్స్ ఏరియా.కార్మికుల పై ఒత్తిడి లేకుండా పాత విధానం లో 150 మస్టర్ల సర్క్యులర్ ను కొనసాగిస్తారు.గుర్తింపు సంఘం యాజమాన్యం కు మధ్యన జరిగిన స్ట్రక్చర్ కమిటీలోని ఒప్పంద వివరాలను వెల్లడించిన నాయకులు. సింగరేణి లో కార్మికుల కు సొంత ఇంటి పథకం అమలు కోసం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీ లో యూనియన్ సభ్యులను తీసుకుని విధివిధానాలను ఖరారు చేసి సమస్య పరిష్కారం చేస్తామని యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగిన సి అండ్ ఎండి స్థాయి 39 వ పీరియాడికల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో గుర్తింపు సంఘం తో జరిగిన చర్చల వివరాలను వారు వెల్లడించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా గత కొద్ది రోజుల క్రితం యాజమాన్యం జారీ చేసిన 150 మస్టర్ల ఆబ్సెటిజం సర్క్యులర్ పై ఎలాంటి ఒత్తిడి కార్మికులపై లేకుండా పాత విధానాన్నే కొనసాగించడానికి యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. అదేవిధంగా హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయి నందున త్వరలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తారని,అలాగే గోదావరిఖనిలో క్యాతలాబ్(గుండె జబ్బుల) హాస్పిటల్ కూడా వచ్చేనెలలోపు ప్రారంభిస్తామని యాజమాన్యం తెలిపిందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో బదిలీ వర్కర్లు గా అపాయింట్మెంట్ అవుతున్న ఉద్యోగులందరికీ ఇకనుంచి జనరల్ అసిస్టెంట్ ట్రేని గా నియమించబడతారని వారన్నారు. పెర్క్స్ (అలవెన్స్ లపై) పై పడే ఇన్కమ్ టాక్స్ ను యాజమాన్యమే భరించాలనే విషయాన్ని ప్రభుత్వ అనుమతి తీసుకుని పరిష్కరించుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు. మెడికల్ బోర్డును యధాతథంగా కొనసాగించుటకు నిర్ణయం తీసుకున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో జే ఎం ఓ 62, ఫోర్ మెన్ (మెకానికల్) 12, ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) 41, సూపర్వైజర్ (సివిల్) 1, ఆఫీస్ సూపరిండెంట్ 4, స్టాఫ్ నర్స్ 86, జూనియర్ అకౌంటెంట్ 1 లకు ఏ-వన్ గ్రేడ్ వారికే కాకుండా ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన పై వారందరికీ రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఈ-వన్ గ్రేడ్ ఇచ్చుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు. సింగరేణి లో వివిధ డెసిగ్నేషన్స్ మార్పు విషయమై మార్చి లోపల కోల్ ఇండియా కమిటీ రిపోర్ట్ ప్రకారముగా మార్చుటకు నిర్ణయం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా సింగరేణి లో మారుపేర్ల విషయమై ఒక్కొక్క కేసును విడివిడిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో పర్సనల్ అసిస్టెంట్లు గా పనిచేస్తున్న ఉద్యోగులకు తొమ్మిది మందికి రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఈ-వన్ గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు.అన్ని గనులలో కార్మికులకు కప్బోర్డ్ లు మరియు లాకర్స్ ఏర్పాటు చేయుటకు త్వరలోనే సర్క్యులర్ జారీ చేస్తారని వారు తెలిపారు. సింగరేణి లో వెయ్యి రూపాయల లోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ ఐన 2016 రూపాయలను ఇప్పించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు ,డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, ఇతర డైరెక్టర్లు వెంకటేశ్వర్లు , సూర్యనారాయణ, తిరుమల్ రావు సంబంధిత జనరల్ మేనేజర్లు, గుర్తింపు సంఘం ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లు కే సారయ్య , కే వీరభద్రయ్య, వై వి రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు అక్బర్ అలీ, వంగ వెంకట్ లు పాల్గొన్నారు.

## నాన్ వెజ్ షాపులను ప్రారంభించిన మిరియాల వెంకటరమణ గుప్తా







మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నందు నూతనంగా నిర్మించిన నాన్ వెజ్ (చికెన్, మటన్) షాపులను మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు ప్రారంభించారు.ఎంతో కాలంగా రోడ్ల పక్కన నాన్,వెజ్ షాపులు పెట్టుకుని ఇబ్బంది పడుతున్న వారికి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపి సమీకృత కూరగాయలు మార్కెట్ నందు శాశ్వతంగా నాన్ వెజ్ మార్కెట్ కోసం షాపులు ఏర్పాటు చేయించారు.షాపుల యజమానులు ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న మాకు మల్లు భట్టి విక్రమార్క శాశ్వత పరిష్కారం చూపారని ఆనందం వ్యక్త పరుస్తూ మల్లు భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ షన్ను,పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ మొదలగు వారు పాల్గొన్నారు.

## జనం కోసం అనునిత్యం పోరాడిన అందెశ్రీకి జోహార్లు!



మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని పట్టణం.జూపాక శ్రీనివాస్మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శిజన కవి, ప్రజా వాగ్గేయకారుడైన అందెశ్రీ యీరోజు హఠాన్మరణం చెందటం పట్ల సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ తీవ్రవిచారం వ్యక్తం చేస్తున్నది. అందెశ్రీ, అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నదిబీ ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సానుభూతి తెలియజేస్తున్నది.నిరక్షరాస్యుడిగా, పశువుల కాపరిగా, యిళ్ళు కట్టే మేస్త్రీగా జీవితాన్ని ప్రారంభించి, అనేక రకాలుగా శ్రమజేస్తూ, ఆ క్రమంలోనే సమాజంలోని అనేక అంశాల మీద అలవోకగా అశు కవిత్వాన్ని రచించిన అందెశ్రీ జన కవిగా తెలుగు సమాజంలో ప్రసిద్ధి చెందాడు. సమాజంలోని రుగ్మతలు, చెడుగులు, అన్యాయాలు, అక్రమాలు, అణచివేతలపై తిరుగుబాటు కవిత్వం వ్రాశాడు. సమాజంలో సగ భాగమైన మహిళలపై కొనసాగుతున్న వివక్ష, అన్యాయం, దుర్నీతిపై తన కలాన్ని ఎక్కుపెట్టాడు. “గంగ” అనేసినిమానే దీనికి సజీవ తార్కాణం.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై మహోరీద్యమం ముందుకొచ్చినప్పుడు, “ జయ జయ హే తెలంగాణ/ జననీ జయ కేతనం...” అంటూ గొప్ప గీతాన్ని రచించాడు. రాష్ట్ర సాధనలో యీ గీతం వజ్రాయుధంలా పని చేసింది. ఉద్యమకారులకు ఊపిరిగా నిలిచి, అద్భుతమైన పాత్రను పోషించింది. లక్షలాది విద్యార్థులు, యువతీ, యువకులకు కంఠోపాఠంగా నిలిచి, వారిని కార్యోన్ముఖులను చేసిందిసామ్రాజ్యవాద ప్రపంచీకరణ అమలు జరుగుతున్న సందర్భంగా,” మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు/ మచ్చుకైనా లేదు చూడు మానవత్వమున్నవాడు “అంటూ వ్రాసిన గీతం నేటికీ లక్షలాది మెదళ్ళను కదిలిస్తూనే వున్నది. మనిషికి మానవత్వం ముఖ్యమని అనునిత్యం హెచ్చరిస్తూనే వున్నది.జన కవిగా, రచయితగా, ప్రజా వాగ్గేయకారుడిగా, ప్రపంచ యాత్రికుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా. అన్నింటికీ మించి, తెలంగాణ ఆత్మగా కొనసాగిన అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీవ్రమైన లోటు, పూడ్చలేనిది.అందెశ్రీ సృష్టించిన ప్రజాహిత సాహిత్యాన్నీ, సంస్కృతినీ నేటి తరం కవులు, కళాకారులు, గాయకులు ఆలోచనాపరులు అలవర్చుకోవలసిన అవసరం ఎంతగానే వున్నది. అందెశ్రీకి సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా నివాళులు అర్పిస్తున్నది.


## నేలకొరిగిన సాహితీ శిఖరం

### అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు చిక్కిరి శ్రీకాంత్



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ..ప్రముఖ కవి, సాహితీ వేత్త, తెలంగాణ కు రాష్ట్ర గీతాన్ని అందించిన అందేశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసిందని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలిపారు. ఆయన మరణం సాహితి లోకానికి తీరని లోటన్నారు. మాయమైపోతున్నాడమ్మా మనీషన్నవాడు అనే పాట తో పాటు జయహో తెలంగాణ పాటతో పాటు ఎన్నో ఉద్యమ గీతాలు రచించిన ప్రజాకవి అందేశ్రీ మరణం యావత్ తెలంగాణ కు తీరని లోటని అన్నారు. వారి ఆత్మ కు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

## ప్రజాకవి అందెశ్రీకి ఘన నివాళులర్పించిన న్యూ డెమోక్రసీ



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ప్రజావాగ్గేకారుడు రచయిత, ప్రకృతి కవి పాటల కళాకారుడు అందెశ్రీ కి గోవిందపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళు లర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం గిరి మాట్లాడుతూ అందెశ్రీ బాల్యం అనాథగా పేదరికంతో జీవించాడు.పశువులు కాపరిగా,జీతగాడిగా,సుతారి మేస్త్రి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించాడు తన చుట్టూ జరుగుతున్న విషయాలను నిశ్చితంగా గమనిస్తూ ఉండేవాడు తన బాల్యంలో గద్దర్ పాటలు ప్రభాయతం చేశాయని చెబుతాడు అట్లా మొదలైన ప్రయాణం తర్వాత కాలంలో అందనంత ఎత్తుకు ఎదిగిపోయాడు జానపద పల్లె పాటలతో మొదలై సామాజిక పాటలు ఉద్యమ పాటలు కవిగా రచయితగా అద్భుతంగా రాణించాడు.నోటికో కోటికో ఒక్కడే ఒక్కడు ఏడనున్నాడో కానీ కంటికి కానరాడు,జయ జయహే తెలంగాణ,చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి జై బోలో తెలంగాణ జన గర్జన జడివాన,కొమ్మ చెక్కితే అమ్మరా,అనేక పాటలు కవితలతో సమాజాన్ని చైతన్య పరిచినవాడు,అనేక బిరుదులు, బడిలో కాలేజీలో చదువుకపోయినా, ప్రజాయూనివర్సిటీలో చదివినవాడు అందుకే ఆయనకుడాక్టరేట్ పట్టాలు అందించాయి తనకున్న శక్తిని మేధస్సుని సమాజానికి ఉపయోగించాడు మరిన్ని ఉన్నత శిఖరాలకు పోవాల్సిన వ్యక్తి ఆకస్మికంగా మరణించడం అందర్నీ దుఃఖ సాగరంలో ముంచింది ఆయన మరణం తెలుగు రాష్ట్రాలకే కాకుండా సాహితీ లోకానికి,దేశానికి నష్టం ఆయన మరణం పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తూ జోహార్లు చెప్పుతూ కుటుంబానికి సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నాం. కార్యక్రమంలో కోట కాటయ్య ఇరుగు బాబు,ముత్తారపు వెంకట్,గడ్డిపర్తి వెంకటేష్, తమ్మరపు లక్ష్మణ్,దేవ,స్వామి, వెంకటేశ్వర్లు,దావీదు,నాగేష్, చందర్రావు తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం11నవంబర్2025

# రాజీమార్గమే రాజమార్గం

## మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి



మన సాక్షి గొంతుక న్యూస్ : మందమర్రి : కాలాన్ని, ధనాన్ని వృథా చేసుకోవడం కంటే, సామరస్యం నిండిన రాజీ మార్గమే అత్యుత్తమం. రాజీ మార్గమే రాజమార్గం అని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, ఈ నెల 15వ తారీఖున తలపెట్టిన ప్రత్యేక లోక్ అదాలత్ను మందమర్రి సర్కిల్ పరిధిలోని పౌరులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రత్యేకంగా కోరారు.లోక్ అదాలత్ అనేది కేసుల పరిష్కారానికి ఒక అద్భుతమైన వేదిక. క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు, అలాగే కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి రాజీ పడుటకు అవకాశం ఉన్న కేసులను న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదుర్చుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా న్యాయం తక్కువ సమయంలో లభించడమే కాకుండా, ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదిరి, సంబంధాలు శాశ్వతంగా మెరుగుపడతాయి. న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ, ఖర్చు పూర్తిగా ఆదా అవుతుంది.

ఈ మహత్తర అవకాశాన్ని మందమర్రి సర్కిల్ పరిధిలోగల మందమర్రి, రామకృష్ణాపూర్, కాశీపేట, దేవపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి కోరారు. ప్రజలు ఈ లోక్ అదాలత్‌లో పాల్గొని, తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకొని, న్యాయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



### ఆరుట్లగ్రామంలోఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన

## ఇందిరమ్మ కమిటీ సభ్యులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఆరుట్ల ఇందిరమ్మకమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు బుట్టి కృష్ణ ముదిరాజ్ మారబౌరమ్మ లక్ష్మణ్.ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుడు పున్నం రాజు ఇంటికి వేస్తున్న స్లాబ్ ను అనంతరం మదగోని సత్తమ్మ ఇంటి స్లాబ్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఇందిరమ్మకమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదటి విడతలో మం జూరైన ఇందిరమ్మ ఇండ్లు అన్ని చక చక నిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఎవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు.అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మొదటి విడతలో మంజూరైన ఇండ్లు మొత్తం పూర్తి అయిన తర్వాత రెండో విడతలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజురు అవుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అర్హులైన ప్రతిపేద కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలుఅమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యంగా ఉండాలనే దృడ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే మాట నిలబెట్టుకునే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఇబ్రహీంపట్నంనియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, నాయకులు జోగు ఎల్లయ్య, మదగోని రాజు తదితరులుపాల్గొన్నారు.



తిరుమలాయపాలెం నవంబర్ 10 //మన సాక్షి గొంతుక న్యూస్//కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాల బాట పట్టాడు. అప్పటినుండి తను అమరుడయ్యేవరకు సుమారు నాల్గున్నర దశాబ్దాలు అజ్ఞాత జీవితాన్ని గడూపుతూ విప్లవోద్యమానికీ అంకితమైనాడు. ఆయన ఆదివాసీల గుండె దరువు. పేదవాళ్ల పోరు కేక. ఉద్యమాల గర్జనై, ఉప్పెనై నిలిచినోడు. ఊపిరి ఆగిపోతున్నా, ఉద్యమాల ఊసులు అడిగి చిరునవ్వును చిందించినోడు . ఆయన త్యాగాల గని, ఆదర్శవంతమైన మనిషి.ఎన్నితరాలుగడిచినామరిచిపోనిచరిత్రఆయనదిక!!:రవన్నసిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీలోనూ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగానూ, కొనసాగుతూ 2016 మార్చి 9న అమరుడైనాడు. మా రాష్ట్ర కమిటీ అమరవీరుల వర్ధంతి వారోత్సవాలకు ఇచ్చిన పిలుపులోభాగంగాలి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న పిండిప్రోలు గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, రవన్న స్తూపం దగ్గర వర్ధంతి సభ నిర్వహించింది. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించి తోరణాలు కట్టి , పూలదండలతో విగ్రహానికి నివాళు లర్పించడం జరిగింది. పిండిప్రోలు ప్రాంత ప్రజానికం సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కార్యకర్తలు, నాయకత్వం పాల్గొని కామ్రేడ్ రవన్నకు జోహార్లు అర్పించారు. ఇది జరిగిన రెండు గంటల వ్యవధిలోనే వాటన్నింటినీ మాస్ లైన్ పార్టీ నాయకత్వం తొలగించినది .ఇదిఏమి నైతికత? ఏమి ప్రజాస్వామ్యం? ఈ చర్యను ఖండించవలసిందిగా ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు మేము విజ్ఞప్తి చేస్తున్నాం. మాస్ లైన్ పార్టీ కామ్రేడ్స్ కూడా ఇది ప్రజాస్వామిక పద్ధతేనా ఆలోచించండి. జెండాలు, తోరణాలు తొలగించినంతమాత్రాన ఆయన ఆశయాలను, ఆయన ప్రయాణించిన ప్రజాయుద్ధ పంథాను ప్రజల గుండెల్లో నుంచి తొలగించగలుగుతారా?ఎన్ని తరాలు గడిచినా మరిచిపోని ఆయన విప్లవ చరిత్రను జెండాలు తోరణాలు తొలగించినంతమాత్రాన భావిత%తీ%రాలకు ఆయన మార్గదర్శకాన్ని అందనివ్వకుండా చేయగలరా? ఆలోచించండి. ఇలాంటి చర్యలు మాస్ లైన్ పార్టీకి కికూడా ఉపయోగం ఉండదు.భవిష్యత్తులో ఇలాంటి వాటికి స్వస్తిపలకండి .

# సీడ్ కంపెనీ వారిని నమ్మినందుకు కన్నీళ్లు మిగిలాయి అంటున్న రుక్మాపూర్ రైతులు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 10 చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలోఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడి వస్తుందని రైతులకు సీడ్ కంపెనీ వారు ప్రయోగాత్మకంగా వరి విత్తన రకం 45,47( మగరకం విత్తనం) కంపెనీవారు రైతులకు చెప్పడంతో సుమారు 40 మంది రైతులు దాదాపు 100 ఎకరాల్లో విత్తనం వేశారు దిగుబడి రాకపోవడంతో చేతికి వచ్చే సమయంలో పంట ఎండిపోవడం గొలలు రాకపోవడం వల్ల నిండా మునిగారు, ఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడి వస్తుందని సీడ్ కంపెనీ వారిని నమ్మినందుకు కన్నీళ్లు మిగిలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ప్రయోగాత్మకంగా దొడ్డు రకం విత్తనమని కంపెనీ వారు చెప్పి ఇచ్చారని రైతులు తెలిపారు పంట కోతకు వచ్చే సమయంలో వారికి కొన్ని పొలాల్లో ఒకటి రెండు పిలకలు మాత్రమే వచ్చాయని మరికొంతమంది రైతుల పొలాల్లో మాత్రం మొత్తం పంట ఎండిపోయిందని రైతులకు తెలిపారు లాభం రావడం దేవుడేరుగు కానీ కనీసం పెట్టిన పెట్టుబడి దిగబడి కూడా రాకపోవడంతో రైతులు కన్నీరు పెట్టారు, ఎవరికి చెప్పాలో ఏం చేయాలో అర్థం కాక రైతులు వ్యవసాయ అధికారులకు చూపిన విత్తనాల ప్రాబ్లమ్ అని తెలిపారు. ఒక్కో రైతు ఎకరాకు సుమారు 25 వేల నుండి 30 వేల వరకు ఖర్చు చేశారు ఈ నకిలీ విత్తనాల పట్ల రుక్మాపూర్ గ్రామంలో 40 మంది రైతులకు సుమారు 20 లక్షల వరకు నష్టం కలిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, విత్తనాలు ఇచ్చిన సీడ్ కంపెనీ సూపర్వైజర్ ఫోన్ లేపడం లేదని కనీసం మళ్ళీ గ్రామానికి కూడా రావడం లేదని ఈ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయామని అధికారులకు పోలీసులకు రైతులు ఫిర్యాదు చేశారు పిలుకలు తక్కువగా వస్తున్నాయని సూపర్వైజర్ కు ఫోన్ చేస్తే అతను చెప్పిన మందు కొనుగోలు చేసి పొలానికి పిచికారి చేసామని దీంతో పంట పూర్తిగా మాడిపోయిందని గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్, గణేష్, లక్ష్మీ, రామచంద్రం, మోహన్, అనే రైతులు లబోదిబోమన్నారు సదరు విత్తన కంపెనీ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని రైతుల కోరుతున్నారు.

# అందెశ్రీ సేవలను స్మరించిన చిన్నవార్వాల్ పాఠశాల విద్యార్థులు



మన సాక్షి గోంతుక న్యూస్ //గండీడ్, నవంబర్ 10:తెలంగాణ ఆత్మస్వరంగా నిలిచిన మహానట సాహితీవేత్త అందెశ్రీ జీవిత గాధ ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అందెశ్రీ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళు లర్పించారు.వరంగల్ జిల్లా జనగాం సమీపంలోని రేబర్తి గ్రామంలో జన్మించిన అందెశ్రీ (అసలు పేరు: అందే ఎల్లయ్య) చిన్ననాటి అనాథ జీవితం కూడా కవిత్వానికి విద్యాస్వరూపం అయ్యిందని ఉపాధ్యాయులు వివరించారు. పశువుల కాపరిగా, కూలీగా పని చేస్తూ ప్రకృతిని గురువుగా తీసుకున్న ఆయన పక్షుల పలుకులు, పొలాల అందాలు, రైతు ఆర్తనాదాలు తన కవిత్వానికి మూలాధారమయ్యాయని పేర్కొన్నారు.ఆయన రచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబించాయని, ప్రజల బాధలు, మహిళల వేదనలు, కార్మికుల పోరాటాలు, రైతుల కష్టాలు అందెశ్రీ పదాల్లో ప్రతిధ్వనించాయని విద్యార్థులకు పరిచయం చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన “జయ జయహే తెలంగాణ” తెలంగాణ రాష్ట్ర గీతంగా మారి కోట్లాది హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిందని గుర్తుచేశారు.కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న ఆయనకు, 2015లో తెలంగాణ ప్రభుత్వం దాశరథి సాహితి పురస్కారం ప్రదానం చేసిందని ఉపాధ్యాయులు తెలిపారు.2025 నవంబర్ 10న అందెశ్రీ తుది శ్వాస విడవడంతో తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు కలిగిందని అన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సి సి ఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు ధర్నా



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామ పరిధిలో ఉన్న లలిత పరమేశ్వరి కాటన్ మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి పత్తి కొనుగోలు చేపట్టాలని మండల రైతులు కొప్పోలు చౌరస్తాలో దేవరకొండ నల్లగొండ ప్రధాన రహదారిపై సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక రకాల కొర్రీలు పెట్టి జిల్లాలో 25 పత్తి మిల్లులో ఉండగా కేవలం 9 మిల్లులలో మాత్రమే సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే ఒకే ఒక పత్తి మిల్లు కొప్పోలు లో ఉందని కానీ ఇప్పటివరకు అది ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి ఒక్కొక్క రైతు క్వింటాల్ కి 2500 నుండి 3000 రూపాయల వరకు నష్టపోతున్నారని తెలిపారు. ధర్నా అనంతరం నల్లగొండకు వెళ్లి జిల్లా కలెక్టర్ త్రిపాటికి రైతులు వినతి పత్రం అందించారు. ఈనెల 13 వరకు సిసిఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి మామిడి పరుశురాం, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు, బైరవోణి నగేష్, బొల్లం శంకర్, పొగాకు యాదయ్య, నిమ్మల వెంకటరెడ్డి, బొల్లం నరేష్, బొల్లం జానీ, సింగం బాలకృష్ణ, పెద్దిరెడ్డి సాయిరెడ్డి, పొగాకు అశోక్, ఐత రాజు చిన్న, నర్సింగ్ శ్రీధర్, పాలోజు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

**తిరుమలాయపాలెం నవంబర్ 10//మన సాక్షి గొంతుక న్యూస్//**తిరుమలాయపాలెం మండలంలోని వివిధ కారణాలతో మరణించిన మేడిపల్లి గ్రామానికి చెందిన మోర రంగమ్మ రెడ్డి గోల్ తండ గ్రామానికి చెందిన జర్పుల చంద్రు. తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొలిచలం నాగేశ్వరావు వారి మృతదేహాలని సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ మోర చంద్రారెడ్డి విజయపాల్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి. కొక్కిరేణి మాజీ సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్ మండల మాజీ కో ఆప్షన్ షేక్ సైపుద్దీన్ మద్దికుంట్ల రామిరెడ్డి వరిగడ్డి సాగ తిరుమలాయపాలెం మాజీ ఎంపీటీసీ గొల లింగయ్య తదితరులు ఉన్నారు

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో మెరిసిన ఆణిముత్యం



**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**జగిత్యాల జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య 17 సంవత్సరాల అబ్బాయిలు మరియు అమ్మాయిలు కోసం అథ్లెటిక్స్ నిర్వహించారు.మల్యాల జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో చదువుతున్న ,9%ష్ట్ర% తరగతి కి చెందిన లాస్య 3000మీటర్ల రేస్ వాక్ ఈవెంట్లో పాల్గొని ప్రథమ స్థానం సాదించింది.ఈ సందర్భంగా లాస్య ను ప్రధానోపాధ్యాయురాలు పి నీరజ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.



## జన్మదినోత్సవ శుభాకాంక్షలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం** పెద్దవూర మండలం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ శ్రీ కర్నాటి లింగారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు

మీరు ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాల కొరకు ఎన్నో కార్యక్రమాలు చేసినారు అదేవిధంగా ఎంపీపీగా జడ్పిటిసి గా ఆచార్య రంగ విశ్వవిద్యాలయం డైరెక్టర్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగా ఎన్నో ఎన్నెన్నో పదవులు అధిరోహించినారు ఇక మీద కూడా ఇంకా మంచి పదవుల్లో రాబోయే రోజుల్లో ప్రజల కొరకు అధిరోహించాలని మీకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించి నిండు నూరేళ్లు జీవించే విధంగా చూడాలని ఆ భగవంతుని నేను నా మనసారా ప్రార్థిస్తున్నాను.రమావత్ నరేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# మండలంలో ఒకే ప్రెస్ క్లబ్ తో ఐక్యంగా ముందుకు సాగుతాం!!

### ఎప్పటికీ ప్రజాసమస్యలపైనే మా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పోరాటం.!

### ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై మాటల దాడులు సహించం!!

### ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ

**తిరుమలాయపాలెం నవంబర్ 10 //మన సాక్షి గొంతుక న్యూస్//**కుటుంబంలో వచ్చిన విధంగానే మా ప్రెస్ క్లబ్ కుటుంబంలో కూడా చిన్న చిన్న మనస్పర్థల వల్ల కొంత అభిప్రాయ బేధాల దూరం వచ్చింది తప్పా, ప్రెస్ క్లబ్ కమిటీలో ఉన్న మిత్రులమందరం ఎప్పటికీ దూరం కామని తిరుమలాయపాలెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పసలాది సత్యనారాయణ తెలిపారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు అధ్యక్షతన మండల కేంద్రంలో కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం సోమవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ,గత వారం రోజుల క్రితం సభ్యుల మధ్య ఏర్పడ్డ చిన్నచిన్న అభిప్రాయ పేదలపై సమగ్రమైన చర్చ జరిపామని,కుటుంబంలో వచ్చిన విధంగానే మా ప్రెస్ క్లబ్ కుటుంబంలో కూడా చిన్న చిన్న బెద అబిప్రాయల దూరం వచ్చింది తప్పా, ప్రెస్ క్లబ్ కమిటీలో ఉన్న మిత్రులమందరం ఎప్పటికీ దూరం కామని సత్యనారాయణ తెలిపారు.ఇటీవల ప్రెస్ క్లబ్ నుంచి తొలగించిన ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ,సలహాదారుడు మేకల నాగరాజు,గోవింద వెంకట్ లను కొందరి మనస్పర్ధాల వల్ల వల్ల తొలగించామాని,తిరిగి కమిటీ సభ్యుల నిర్ణయంతో వారిని ప్రెస్ క్లబ్ లోకి తీసుకున్నామని సత్యనారాయణ తెలిపారు.కమిటీలో అందరం ఐక్యంగా ముందుకు సాగాలని సభ్యులంతా ఏకగ్రీవంగా నిర్ణయించామని, ఇటీవల విలీనమైన ప్రెస్ క్లబ్ సభ్యులను సైతం కలుపుకొని తిరుమలాయపాలెం మండలంలో ఒకటే ప్రెస్ క్లబ్ గా ముందుకు సాగాలని సమావేశంలో తీర్మానించామని ఆయన ఆయన తెలిపారు.ఎప్పటికీ ప్రజాసమస్యలపైనే మా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పోరాటం ఉంటుందని,ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై మాటల దాడులు చేస్తే సహించమని ఆయన తెలిపారు.ప్రభుత్వం నుంచి పొందాల్సిన సౌకర్యాలు, పథకాలను సాధించేందుకు అందరం ఐక్యంగా ముందుకు సాగుతామని అన్నారు.

# చేతాల సంజీవ మొదటి వర్ధంతి

### -ప్రజల గుండెల్లో చేతాల సంజీవ చెరగని ముద్ర

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:** మంచాల మండల పరిధిలోని జపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతాల సంజీవ మొదటి వర్ధంతి సోమవారం జపాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సొప్పరి దశరథ ఆధ్వర్యంలో పార్టీ జండా స్థూపం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని, సంజీవ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మిత్రుడు గతంలో చేసిన సేవలను, జ్ఞాపకాలను ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురై సంజీవ చనిపోయిన గాని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర ఉందని, కొనియాడారు.కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ కాంత్ రెడ్డి,చీమల జంగయ్యయాదవ్,ఓరుగంటిలింగం,ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేతళ్ళ సతీష్, ఎంఆర్ఆర్ యువ సేన మండల అధ్యక్షులు మంతని శివ యాదవ్,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సింగారం సుమన్,అస్మాత్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్,గ్రామ నాయకులు నోముల క్రిష్ణ,బొల్లా జగన్,నోముల కుమార్,బినమోని అంజయ్య,ఆవుల జగన్,సింగారం పాండు,నోముల జంగయ్య,యాట బీమయ్య, మంతని పరమేష్, మాదరమోని వెంకటేష్,యాట రవి,యాట మల్లేష్,సయ్యద్ అస్గర్,జంగా చారి,మంతని వీరేష్, కుటుంబ సభ్యులు బాలయ్య, శ్రీనివాస్,అరుణ్,సందీప్ పార్టీ కార్యకర్తలు,అభిమాన నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

**మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్**ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని,తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా,పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు.స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి,కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఏదేని ఉద్యోగం ఇప్పించగలందులకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఖమ్మం డిఆర్డీవో,పిడి మెప్మా,జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం.396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఏన్కూరు మండలం,ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి,తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధిర మండలం నాగవరప్పాడుకు చెందిన వాడకుప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించాలని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యకు కలెక్టర్ ఆదేశించారు.నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా,జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ ,డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చిరుత సంచారం
# భయాందోళన గుర్రైన రైతులు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 10చేగుంట**: మెదక్, సిద్దిపేట జిల్లాల సరిహద్దులోని చేగుంట మండలం జైత్రం తండా, దౌల్తాబాద్మండలం గొడుగుపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచారం కలకలం రేపింది. కొంతమంది రైతులు..దట్టమైన అడవిలో చెట్టు కింద అటు ఇటుతిరుగుతూ ఉన్న చిరుతను గుర్తించి భయాందోళనకు గురయ్యారు.తండావాసులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ ప్రాంతంలో రైతులు,ప్రజలు అప్రమత్తమంగా ఉండాలని, అటు వైపుఎవరూ రావద్దని సూచించారు. అయితే చిరుతను వెంటనే బంధించాలని స్థానికులు కోరుతున్నారు.

# మర్యాద పూర్వకంగా కలెక్టర్ ను కలిసిన ట్రస్మా జిల్లా కమిటీ



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 10, (మనసాక్షి గొంతుక)**:ఇటీవల ఎన్నికైన ట్రస్మా జిల్లా కార్యవర్గ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి, జిల్లా ప్రొఫెషనల్ టాక్స్ ఆఫీసర్ పి గిరి లను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్ తో పాటు ఇతర అధికారులను కలిసిన వారిలో ట్రస్మ రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ ఈ ప్రభాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు పప్పు వెంకటరెడ్డి, కోశాధికారి పి ఉపేందర్, స్టేషన్ ఘన్ పూర్ డివిజన్ అధ్యక్షులు ఉబ్బని మల్లేశం, కార్యదర్శి జార్జ్ బెన్ని, ఈసీ నెంబర్ ఎలబోయిన కొండయ్య తదితరులు ఉన్నారు.

# గాదిర్యాల్‌లో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం
# రైతు నాయకుడు అందేశ్రీకి ఘన నివాళులు



**మన సాక్షి గోంతుక న్యూస్ //మహమ్మదాబాద్ నవంబర్ 10:** మహమ్మదాబాద్ మండలంలోని గాదిర్యాల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ ప్రారంభించారు. ప్రారంభానికి ముందు రైతు హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అందేశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేఎం. నారాయణ మాట్లాడుతూ ు రైతే దేశానికి అన్నదాత, రైతుల సంక్షేమం కోసం అందేశ్రీ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, దళారుల వల్ల నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కేంద్రంలోనే అమ్మకాల ద్వారా మద్దతు ధర పొందాలని సూచించారు.
కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, ఏఈఓ మౌనిక, గ్రామ కార్యదర్శి హాజీ, నాయకులు వేణు గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు, రైతు సోదరులు, ఐకేపీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సి హెచ్ సాత్విక



**మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్**టిఎస్ఎటి–టిఎస్జిఎంఎ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీ లో మల్యాల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థిని సిహెచ్ సాత్విక జిల్లా స్థాయిలో మొదటి స్థానం లో నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపికైన సందర్భంగా ప్రధానోపాధ్యాయరాలు నీరజ మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేసారు.